క్లుప్తంగా

మండల కమిటీ ఎన్నిక



మంగపేట: జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకంలో ఫీల్డ్ అసిస్టెంట్ల యూనియన్ నూతన మండల కమిటీని సోమవారం ఎన్నుకున్నారు. ఆ సంఘం నూతన మండల కమిటీ అధ్యక్షుడిగా కర్తి సత్యం, ఉపాధ్యక్షుడిగా గుమ్మడి సారయ్య, ప్రధాన కార్యదర్శిగా రామకృష్ణ, కోశాధికారిగా రూపేష్‌కుమార్‌ను నియమించారు. కమిటీ సభ్యులుగా అల్లె మోహన్‌రావు, ఏడూళ్ల వీరేశం, గుడంఎగాని రాంమ్మూర్తి, భానపల్లి రమణయ్య, బోదబోయిన శ్రీనివాస్, దాసిరి వెంకటేశ్వర్లు, ఇరప లక్ష్మినర్సు, సోయం బాబు, గట్టి కొప్పుల రాధిక, వంకాలయల స్రవంతిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

మహాసభలను జయప్రదం చేయండి

గోవిందరావుపేట: డిసెంబర్ 6, 7వ తేదీల్లో ఏటూరునాగారం మండల కేంద్రంలో నిర్వహించే సీపీఎం పార్టీ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని ఆ పార్టీ పస్రా గ్రామ కమిటీ కార్యదర్శి కడారి నాగరాజు అన్నారు. పస్రా గ్రామంలోని పార్టీ కార్యాలయంలో ముమ్మడి ఉపేంద్రచారి అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో నాగరాజు మాట్లాడుతూ.. జిల్లాలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి రాబోయే రోజుల్లో ప్రజా ఉద్యమాలు నిర్వహించేందుకు మహా సభలో చర్చిస్తారని అన్నారు. నాయకులు గొంది రాజేశ్, అంబాల మురళి, త్యాగం సూర్యనారాయణ, సప్పిడి ఆదిరెడ్డి, పల్లపు రాజు, మంచోజు బ్రహ్మచారి, జిట్టబోయిన రమేష్, సామ చంద్రారెడ్డి, పురుషోత్తంరెడ్డి, రామకృష్ణ, రాజేశ్వరీ, కవిత, సువర్ణ, సమ్మక్క, సరళ, సులోచన తదితరులు పాల్గొన్నారు.

నియామకం

భూపాలపల్లి రూరల్: శ్రీశైలం శ్రీ మల్లికార్జున దేవస్థానంలో అఖిలభారత వడియరాజుల(వడ్డెర) సత్రం నూతన కమిటీ డైరెక్టర్‌గా రేగొండ మండలం మడతపల్లి గ్రామానికి చెందిన గుంజ స్వామిని నియమించినట్లు సత్రం వ్యవస్థాపక అధ్యక్షుడు జ రపాటి రాములు, చైర్మన్ జరపాటి సత్యనారాయణరాజు సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. తన నియామకానికి సహకరించిన సత్రం వ్యవస్థాపక అధ్యక్షుడు జరిపాటి రాములు, చైర్మన్ జరిపాటి సత్యనారాయణ రాజులకు, వడ్డెర సంఘం వరంగల్ ఉమ్మడి జిల్లా నాయకులకు గుంజ స్వామి కృతజ్ఞతలు తెలిపారు.

విద్యార్థులకు క్రీడా పోటీలు



కాటారం: ప్రజాపాలన విజయోత్సవ కార్యక్రమాల్లో భాగంగా మండల కేంద్రంలోని కేజీబీవీలో సోమవారం విద్యార్థులకు క్రీడా పోటీలు నిర్వహించారు. కబడ్డీ, ఖోఖో పోటీలు నిర్వహించి గెలుపొందిన విజేతలకు ఎంపీడీఓ బాబు, ఎంఈఓ శ్రీదేవి చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కేజీబీవీ ప్రత్యేకాధికారిణి చల్ల సునీత, పీఈటీ రాజేశ్వరీ పాల్గొన్నారు.

పశుగణన సర్వేకు సహకరించాలి

టేకుమట్ల: 21వ అఖిల భారత పశుగణన సర్వేకు పాడి రైతులు సహకరించాలని పశు సంపద సహాయకుడు దాసరి శంకర్ అన్నారు. సోమవారం మండలంలోని రామకిష్టాపూర్(టి)లో పశుగణన సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర వ్యాప్తంగా ప్రారంభమైన పశుగణన సర్వేలో రైతులు పెంచుకుంటున్న అన్ని రకాల పశువుల వివరాలను వెల్లడించాలన్నారు. పశువుల వివరాలతో పాటు ఆధారకార్డు, సెల్ నంబర్‌ను ఇవ్వాలని సూచించారు. దాని ద్వారా పశువులపై ఆధారపడి జీవిస్తున్న పాడి రైతుల వివరాలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు తెలుస్తుందన్నారు.

రౌడీషీటర్లు సత్ప్రవర్తనతో మెలగాలి



ములుగుపల్లి: రౌడీ షీటర్లు సత్ప్రవర్తనతో మెలగాలని ఎస్సై అశోక్ అన్నారు. సోమవారం మండలంలోని రౌడీ షీటర్లకు స్థానిక పోలీస్ స్టేషన్లో కౌన్సెలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రౌడీ షీటర్ అంటూ ప్రజలను బెదిరింపులకు గురి చేసిన, అక్రమ వసూళ్లకు పాల్పడిన అల్లర్లు, అలజడులకు సృష్టిస్తే చట్టపరమైన చర్యలు తప్పవన్నారు. చెడు ప్రవర్తన కలిగిన రౌడీ షీటర్లపై పోలీసు నిఘా ఉంటుందన్నారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. నాయకుల, అధికారుల పేర్లు చెప్పి బెదిరిపులకు గాని, డబ్బు వసూళ్లకు పాల్పడితే ప్రజలు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలన్నారు.

నాణ్యమైన భోజనం అందించాలి

- తెలంగాణ విద్యా కమిషన్ సభ్యుడు ప్రొఫెసర్ విశ్వేశ్వర్‌రావు



మైనార్టీ హాస్టల్‌లో భోజనం చేస్తున్న ప్రొఫెసర్ విశ్వేశ్వర్‌రావు

ములుగు రూరల్/వెంకటాపురం(ఎం): విద్యార్థులకు నాణ్యమైన, పోషకాలతో కూడిన భోజనం అందించాలని తెలంగాణ విద్యా కమిషన్ సభ్యుడు ప్రొఫెసర్ పీఎల్ విశ్వేశ్వర్ అన్నారు. తొలుత జిల్లా కేంద్రంలో సోమవారం ఆయనను కలెక్టర్ దివాకర కలిసి పుష్పగుచ్ఛం అందజేసి గురుకుల పాఠశాలల గురించి వివరించారు. అనంతరం ఆయన జిల్లాలోని తెలంగాణ మైనార్టీ పాఠశాల వెంకటాపురం(ఎం), బండారుపల్లి గురుకుల పాఠశాల, జవహర్‌నగర్ మోడల్ స్కూల్, కస్తూర్బా గాంధీ పాఠశాలలను ఆయన సందర్శించి పాఠశాల. కళాశాలల్లోని రికార్డులు, వంటగది, డైనింగ్ హాల్స్, కళాశాల పరిసరాలను పరిశీలించారు. అనంతరం విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకొని విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రకటించిన మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం అందించాలని సిబ్బందికి సూచించారు. కూరగాయలు, కిరణా సరుకులు, వంట నూనెలు, పండ్ల పంపిణీలో నాణ్యతా ప్రమాణాలు పాటించాలన్నారు. వంట గది, డైనింగ్ హాల్‌లను పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. భోజనం గది పరిసరాలలో నీటి నిల్వ లేకుండా చూసుకోవాలన్నారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో డీఈఓ పాణిని, డీసీఇబీ కార్యదర్శి సూర్యనారాయణ, ఐటీడీఏ డీడీ పోచం, ఏసీఎంఓ రవీందర్, ఆర్ఎల్‌సీ రమేష్‌లాల్ తదితరులు పాల్గొన్నారు.



అధ్యాపకులతో మాట్లాడుతున్న విశ్వేశ్వర్‌రావు

వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలి

- వైద్యాధికారి ప్రసాద్



పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యుడు ప్రసాద్

ములుగు రూరల్: విద్యార్థినులు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని రాయినిగూడెం ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి ప్రసాద్ అన్నారు. సోమవారం మండలంలోని జగ్గన్నపేట గిరిజన ఆశ్రమ బాలికల పాఠశాలలో పీహెచ్‌సీ ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పాఠశాలలో 305 మంది విద్యార్థినులను పరీక్షించగా ఐదుగురు చర్మ వ్యాధితో, 10 మంది దగ్గు, జలుబు, ఒకరు జ్వరంతో బాధపడుతున్నారని అన్నారు. అనంతరం పాఠశాలలోని వంటగది, వాటర్‌ప్లాంట్, స్టోర్‌రూంలను పరిశీలించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. విద్యార్థినులతో కలిసి వైద్యులు మధ్యాహ్న భోజనం చేశారు. పీడీఎంఓ డాక్టర్ రవళి రాజ్, హెల్త్ అసిస్టెంట్ భాస్కర్, ఏఎన్ఎం తిరుపతమ్మ, ఆశ కార్యకర్త కవిత తదితరులు పాల్గొన్నారు.

దాతలకు సన్మానం



సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

ములుగు రూరల్: మండలంలోని పత్తిపల్లి జెడ్పీ ఉన్నత పాఠశాలకు రూ.లక్ష విలువ గల సామగ్రిని బహూకరించిన దాతలు పోరిక మోహన్‌లాల్ రిటైర్డ్ అడిషనల్ కలెక్టర్ దంపతులను ప్రధానోపాధ్యాయురాలు ప్రేమలత ఆధ్వర్యంలో సోమవారం సన్మానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. పాఠశాల విద్యార్థులకు డుయల్ డెస్కులను, సౌండ్ సిస్టంను అందించారని అన్నారు. పాఠశాలకు బహూకరించిన వారిలో పోరిక జవహర్‌లాల్, పోరిక రవికిరణ్, తులసిరాం, కరణ్‌సింగ్, సమ్మయ్య, వాంకుడోత్ జవహర్‌లాల్ ఉన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాజు, మురళిధర్, శ్రీనివాస్, రజిత, శివరాం, ఎస్ఎన్ చారి, రవి, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎయిడ్స్ నిర్మూలన దినోత్సవ ర్యాలీ



ర్యాలీ నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది

వాజేడు: ప్రపంచ ఎయిడ్స్ నిర్మూలన దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యులు మధుకర్, గ్యానస ఆధ్వర్యంలో సోమవారం ర్యాలీ నిర్వహించారు. ప్రభుత్వ వైద్య, ఆరోగ్య శాఖ చెప్పిన ఆరోగ్య సూత్రాలను పాటించాలన్నారు. ఎయిడ్స్ రాకుండా ప్రత్యేక శ్రద్ధను కనబర్చాలని కోరుతూ నినాదాలను చేశారు. కోటిరెడ్డి, శేఖర్, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

పోలింగ్ స్టేషన్ పరిశీలన



పోలింగ్ స్టేషన్‌ను పరిశీలిస్తున్న అధికారులు

కాటారం: గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో కాటారం గ్రామ పంచాయతీ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలోని పోలింగ్ స్టేషన్‌ను సోమవారం ఎంపీడీఓ అద్దూరి బాబు, ఎంపీఓ వీరస్వామి పరిశీలించారు. పోలింగ్ స్టేషన్‌లో గదులు, సౌకర్యాలు, విద్యుత్ సరఫరా, ర్యాంపులు, స్టేషన్ నంబరింగ్ తదితర అంశాలపై ఆరా తీశారు. ఒక్కో పోలింగ్ బూత్‌లో ఎంత మంది ఓటర్లు ఓటు వేస్తారని, వార్డులకు సంబంధించి ఓటర్లకు ఏ పోలింగ్ బూతులు కేటాయిస్తారని పంచాయతీ కార్యదర్శి షగీర్‌ను అడిగి తెలుసుకున్నారు. పోలింగ్ స్టేషన్‌లలో పూర్తి సౌకర్యాలు ఏర్పాటు చేసి ఉంచాలని కార్యదర్శిని ఆదేశించారు. అనంతరం గ్రామపంచాయతీ పరిధిలో జరుగుతున్న శానిటేషన్ పనులను పరిశీలించారు. సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఎంపీడీఓ, ఎంపీఓ వెంట పాఠశాల హెచ్ఎం ఉమారాణి, సిబ్బంది ఉన్నారు.

అక్రమ పట్టా రద్దు చేయాలి

- సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు అమ్జద్‌పాషా



వినతిపత్రం అందిస్తున్న అమ్జద్‌పాషా

ములుగు రూరల్: మండలంలోని పత్తిపల్లిలోని 1042 సర్వే నంబర్ భూమిని హట్కర్ కిరణ్ అక్రమంగా పొందిన పట్టాను రద్దు చేయాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు అమ్జద్‌పాషా అన్నారు. ఈ మేరకు సోమవారం జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) మహేందర్‌జీకి వినతిపత్రం అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం ఆ భూమిని 45 సంవత్సరాల క్రితం నిరుపేదలకు ఇంటి స్థలాలుగా కేటాయించిన భూమిని అక్రమంగా పట్టాపొంది రైతు బంధు పొందుతున్నాడని అన్నారు. అక్రమ పట్టారద్దు చేయాలని మూడు సార్లు కలెక్టర్‌కు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదని అన్నారు. రెవెన్యూ అధికారులు విచారణ చేపట్టి అక్రమ పట్టాను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో భూక్య పరంసింగ్, లూనావత్ సాంబు నాయక్, జాటోత్ కొమ్మాలు, హట్కర్ హేమలాల్, భూక్య పద్మ, లక్ష్మీ, వీరమ్మ, సమ్మక్క తదితరులు పాల్గొన్నారు.

కేజీబీవీ విద్యార్థుల ప్రతిభ



ప్రశంస పత్రాలను అందజేస్తున్న నిర్వాహకులు

టేకుమట్ల: మండల కేంద్రంలోని చిన్మయ మిషన్‌లో సోమవారం నిర్వహించిన భగవద్గీత శ్లోకాలలో కేజీబీవీ విద్యార్థులు ప్రతిభ కనబర్చి జిల్లా స్థాయికి ఎంపికై నట్లు చిన్మయ మిషన్ ఇన్‌చార్జ్ నేతుల రాజయ్య తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సనాతన ధర్మం విలువలను విద్యార్థులు సైతం అలవర్చుకోవాలని, భగవద్గీత ప్రతీ ఒక్కరికి మార్గదర్శి అన్నారు. ప్రతీ ఒక్కరి భవిష్యత్ గీతపై ఆధారపడి ఉంటుందని అన్నారు. అనంతరం జిల్లా స్థాయికి ఎంపికైన వైష్ణవి, శ్రావణి, రుత్వికలకు ప్రశంస పత్రాలను అందించి అభినందించారు. ఈ కార్యక్రమంలో చిన్మయ మిషన్ నిర్వాహకులు, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

- ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు



శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే గండ్ర

ములుగుపల్లి: ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో ప్రజాపాలన విజయోత్సవ సభకు ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే హాజరై మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలు అందించాలనే ఉద్దేశంతో పని చేస్తున్నట్లు తెలిపారు. తాను ప్రజా సేవకుడినని నియోజకవర్గ ప్రజల కష్టాలు తీర్చేందుకు 18 గంటల పాటు పని చేస్తున్నట్లు తెలిపారు. అలాగే పలువురికి ఎమ్మెల్యే సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. అంతకుముందు రంగాపురం, ముల్కలపల్లి, పర్లపల్లి, పెద్దకోమటిపల్లి, కొర్కిశాల, ఆకినపల్లి, మొట్లపల్లి, మెట్టుపల్లి, పిడిసిల్ల, మేదరమెట్ల గ్రామాలలో పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు.

తరుగు పేరుతో మోసం చేస్తే చర్యలు

కొనుగోలు కేంద్రాలాల్లో తరుగు పేరుతో రైతులను మోసం చేస్తే చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. మండలంలోని మెట్టుపల్లి గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. ఎక్కువ తూకం వేస్తున్నారని రైతులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. వెంటనే ఎమ్మెల్యే అడిషనల్ కలెక్టర్, డీఎం సివిల్ సప్లై, డీసీఎస్ఓలకు ఫోన్ చేసి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒక్కో బస్తాకు 40.650 కేజీలు మాత్రమే తూకం వేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

ప్రజలు వైద్యసిబ్బందికి సహకరించాలి

ములుగుపల్లి: ప్రజలు వైద్య సిబ్బందికి సహకరించాలని మండల వైద్యాధికారిణి నాగరాణి అన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రజాపాలన ప్రజావిజయోత్సవాల కార్యక్రమం సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా నాగరాణి మాట్లాడుతూ.. జాతీయ కుష్టు వ్యాధి నిర్మూలన కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి వెళ్లి అవగాహన కల్పిస్తామన్నారు. అలాగే మండల కేంద్రంలోని బాలల, బాలికల హాస్టళ్లలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరంలో 45 మందికి వైద్య పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. విద్యార్థులకు పరిసరాల పరిశుభ్రత గూర్చి, వ్యక్తిగత పరిశుభ్రతపై వివరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ నవత, డాక్టర్ సంధ్య, హాస్టల్ వార్డెన్స్, సూపర్‌వైజర్ సునీత, శ్రీలత ,స్టాఫ్ నర్స్ సరిత ,కల్పన,, ల్యాబ్ టెక్నీషియన్ సంపూర్ణ ,వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రంలో ఒకరికి విద్యుత్ షాక్

ఏటూరునాగారం: మండలంలోని గోగుపల్లి గ్రామంలో నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రంలో సోమవారం తాటిపల్లి రజిని కుమార్ అనే రైతులకు విద్యుత్ షాక్‌కు గురయ్యాడు. వివరాలు ఇలా ఉన్నాయి.. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో గోగుపల్లిలో కొనుగోలు కేంద్రం నిర్వహిస్తున్నారు. ఈ కేంద్రంలో ధాన్యాన్ని తూర్పాలపట్టే మిషన్‌ను మరోచోటుకు జరుపుతున్న క్రమంలో రాజ్‌కుమార్ విద్యుత్‌షాక్‌కు గురయ్యాడు. హుటాహుటిన అతడి సామాజిక ఆస్పత్రికి తరలించి వైద్యం అందించారు. రాజ్ కుమార్‌కు ప్రాణాపాయం తప్పడంతో అతడిని తల్లిదండ్రులు బంధువులు ఊపిరి పిల్చుకున్నారు. అయితే సహకార సంఘం ఆధ్వర్యంలో కొనసాగుతున్న తూర్పాల పట్టే మిషన్లు చెడిపోయినప్పటికీ సంఘం బాధ్యులు ఏమి పట్టించుకోకపోవడం వల్లనే విద్యుత్ షాక్ తగిలిందని గ్రామస్తులు ఆరోపించారు. ఇప్పటికైనా పాత మిషన్లు తొలగించి కొత్త మిషన్లను ఏర్పాటు చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

విస్తృతంగా పోలీసుల తనిఖీలు



ఆర్టీసీ బస్సులో తనిఖీ నిర్వహిస్తున్న పోలీసులు

మంగపేట: మండల కేంద్రంలోని కోమటిపల్లి క్రాస్‌రోడ్డు కమలాపురం, తిమ్మంపేట, రాజుపేట తదితర గ్రామాల్లో మంగపేట పోలీసులు సోమవారం విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. ఏటూరునాగరం మండలంలోని చెల్పాక అటవీ ప్రాంతంలో జరిగిన ఎన్‌కౌంటర్ దృష్ట్యా పోలీసులు తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా మండలం మీదుగా వచ్చి పోయే ఆర్టీసీ బస్సులు, కార్లు, ఆటోలు, ద్విచక్ర వాహనాలు ఇతర ప్రైవేట్ వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. అనుమానితులను అదుపులోకి తీసుకుని వారి పూర్తి సమాచారాన్ని సేకరించి వదిలేశారు. ఏటూరునాగారం–బూర్గంపాడు ప్రధాన రహదారిపై పెద్ద సంఖ్యలో పోలీసుల బలగాలను మోహరించి తనిఖీలను నిర్వహించడంతో ఎక్కడ ఏమి జరిందని ప్రజలు భయాందోళనకు గురయ్యారు.

గురుకులాలపై దుష్ప్రచారం మానుకోవాలి



గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్‌తో మాట్లాడుతున్న రవిచందర్

- జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవిచందర్

ములుగు రూరల్: గురుకులాలపై బీఆర్ఎస్ నాయకుల దుష్ప్రచారం మానుకోవాలని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవిచందర్ అన్నారు. ఈ మేరకు సోమవారం ఆయన మండల పరిధిలోని జాకారం సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గురుకుల పాఠశాల సందర్శనకు వచ్చిన బీఆర్ఎస్ నాయకులు రాకేశ్‌రెడ్డి, బడే నాగజ్యోతిలు ప్రిన్సిపాల్‌పై దురుసుగా ప్రవర్తిచడం సరికాదన్నారు. గురుకుల పాఠశాలలో బీఆర్ఎస్ నాయకులు పబ్లిసిటి కోసం హడావుడి చేశారన్నారు. గురుకుల పాఠశాలలో వసతులు, భోజనం సరిగా లేదని చెప్పాలని విద్యార్థులను భయభ్రాంతులకు గురిచేశారన్నారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం గురుకుల పాఠశాల విద్యార్థులకు 40శాతం డైట్ చార్జీలను పెంచిన విషయం గుర్తుచేసుకోవాలని తెలిపారు. బీఆర్ఎస్ నాయకులు ప్రభుత్వంపై, మంత్రి సీతక్కపై బురదచల్లె ప్రయత్నం మానుకోవాలన్నారు. అంతకుముందు జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో బీఆర్ఎస్ నాయకుల దుష్ప్రచారంపై పలు విమర్శలు చేశారు. నాయకులు బైరెడ్డి భగవాన్‌రెడ్డి, పల్లె జయపాల్ రెడ్డి, చింతనిప్పుల భిక్షపతి, ఎన్ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షుడు మామిడిశెట్టి కోటి, యూత్ ప్రధాన కార్యదర్శి రేవంత్ యాదవ్, నల్లెల భరత్, ఎల్లావుల అశోక్‌యాదవ్, శంకర్‌చారి పాల్గొన్నారు.

మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

- డిప్యూటీ తహసీల్దార్ మల్లేశ్వర్‌రావు



వాల్‌పోస్టర్లు ఆవిష్కరిస్తున్న అధికారులు

మంగపేట: విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండి చదువుపై ప్రత్యేక దృష్టి సారించాలని డిప్యూటీ తహసీల్దార్ మల్లేశ్వర్‌రావు అన్నారు. మండల కేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో గెజిటెడ్ హెచ్ఎం, ఏఈఓ పాదెం మేనక ఆధ్వర్యంలో మత్తు పదార్థాల వినియోగంపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మల్లేశ్వర్‌రావు మాట్లాడుతూ.. పట్టణాల నుంచి పల్లెల వరకు మాదక ద్రవ్యాలు సరఫరా అవుతున్నాయని వీటిపై విద్యార్థులు ఆకరిషతులు కాకుండా చూడాల్సిన బాధ్యత తల్లిదండ్రులు, ఉపాధ్యాయులపై ఉందన్నారు. అనంతరం డ్రగ్స్ అవెర్నెస్ కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా హెడ్ కానిస్టేబుల్ సత్యనారాయణ మాట్లాడుతూ.. తల్లిదండ్రులు వారి పిల్లలపై ప్రేమపూరితంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఏపీసీ చైర్మన్ లక్ష్మి, తిమ్మంపేట కాప్లెక్స్ హెచ్ఎం సత్యనారాయణ, మంగపేట ఎంపీపీఎస్ హెచ్ఎం వెంకటస్వామి, మధ్యాహ్న భోజన వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి జంపాల రవీందర్, ఉపాధ్యాయులు వెంకటేశ్వర్లు, సతీష్, నాగేందర్, అనసూర్య, ప్రవీణ, అనంతరావు, రాజు, రమేశ్, నాగేందర్ పాల్గొన్నారు.

బ్యూటీఫుల్ టెంపుల్ రామప్ప



రామప్ప ఆలయంలో విదేశీయులు



వెంకటాపురం(ఎం): బ్యూటీఫుల్ టెంపుల్ రామప్ప అంటూ ఇంగ్లాండ్‌కు చెందిన మారియా లీసా, ఇటలీకి చెందిన రిసార్డో కొనియాడారు. సోమవారం రామప్ప దేవాలయాన్ని వారు సందర్శించారు. రామప్ప రామలింగేశ్వర స్వామిని వారు దర్శించుకోగా పూజారులు తీర్థప్రసాదాలు అందించి ఆశీర్వచనం చేశారు. ఆలయ విశిష్టతను టూ రిజం అసిస్టెంట్ ప్రమోషన్ ఆఫీసర్ సూర్యకిరణ్ వి వరించగా శిల్పకళ సంపద అద్భుతమని కొనియాడారు. సరస్సులో బోటింగ్ చేస్తూ అందాలను తిలకించారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ



పరామర్శిస్తున్న కోటగిరి సతీశ్‌గౌడ్

టేకుమట్ల: మండల కేంద్రానికి చెందిన మాజీ సర్పంచ్ మాదారపు శ్రీనివాస్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. దీంతో బాధిత కుటుంబ సభ్యులను మాజీ ఎంపీపీ రెడ్డి మల్లారెడ్డి సోమవారం పరామర్శించారు. ఆయన వెంట మాజీ ఎంపీటీసీ ఆది రఘు, బీఆర్ఎస్ మండల నాయకులు బొడ్డు సదానందం, బొల్లు సరోత్తంరెడ్డి ఉన్నారు.

గర్మిళ్లపల్లిలో..

మండలంలోని గర్మిళ్లపల్లి గ్రామానికి చెందిన దాసారపు సాలమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. దీంతో బాధిత కుటుంబ సభ్యులను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కోటగిరి సతీష్‌గౌడ్ సోమవారం పరామర్శించి 50కిలోల బియ్యాన్ని అందించి భరోసా కల్పించారు. అలాగే మండలంలోని పెద్దంపల్లి గ్రామానికి చెందిన బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బొల్లికొండ రాజయ్య కుమారుడు ఆకాశ్ ప్రథమ వర్ధంతికి హాజరయ్యారు. బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు వీరేశం ఉన్నారు.